క్లుప్తంగా

రిమ్స్ అన్నపూర్ణ సేవకు రూ.10 వేల విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: రిమ్స్‌లో రోగుల సహాయకులకు నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి జి.చంద్రశేఖర్ జ్ఞాపకార్థం ఆయన అల్లుడు రూ.10 వేల విరాళంగా ఇచ్చి, అన్నదాన కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ విరాళాన్ని అన్నపూర్ణ పథకం అధ్యక్షుడు గంగుల రమణబాబుకు అందజేశారు. గంగుల రమణబాబు, సూర రామచంద్రరావు, కిల్లాన ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



శశిభూషణనాయుడు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: మండలంలోని ఎందువ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నక్క శశిభూషణనాయుడు కుమార్తె ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలైంది. అలాగే అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి కింజరాపు జగన్‌మోహన్ అనారోగ్యం బాధపడుతున్నారు. దీంతో వీరి కుటుంబాలను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం పరామర్శించారు. ఆయనతో పాటు మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ తదితరులు ఉన్నారు.

హరిసర్వోత్తమరావుకు నివాళి

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని ధర్మవరం గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, గ్రంథాలయ ఉద్యమ నాయకుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి సందర్భంగా గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాల విస్తరణకు ఆయన చేసిన కృషిని గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖర్‌రావు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

చల్లదనోత్సవం



అమ్మవారి ఎదుట కోలాటం చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కళింగ వైశ్య కల్యాణ మండపంలో పిండి వంశానికి చెందిన వారు ముత్యాలమ్మతల్లి చల్లదనం ఉత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ముగ్రాటలు సమర్పించారు. మండపంలో అమ్మవారిని ఏర్పాటు చేసి కోలాటం నిర్వహించారు. ఈ సందర్భంగా పిండి కుటుంబసభ్యులంతా కలిసి వేడుక చేసుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

జి.సిగడాం: రాష్ట్రంలోని అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, సర్పంచ్ వడిశ మహేశ్వరావు అన్నారు. మండలంలోని ఆనందపురం సచివాలయం పరిధి దవళపేట గ్రామంలో పేదలకు సంక్షేమ పథకాలతోపాటు, కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ పేడాడ శ్రీనివాసరావు, నాయకులు బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్, పేడాడ కృష్ణంరాజు, పేడాడ స్వాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని పొన్నాడ గ్రామ సచివాలయం పరిధిలో మంజూరైన 43 కొత్త పింఛన్లను వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతింటి నీలం ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పొదిలాపు వెంకటరమణ, పొన్నాడ శేఖర్ బాబు, గ్రామ కార్యదర్శి మూల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం..

గార: పింఛన్లు మంజూరు విషయంలో పాదర్శకతకు పెద్దపీట వేశామని, పార్టీలకతీతంగా పింఛన్లు అందిస్తున్నామని కె.మత్స్యలేశం సర్పంచ్ బి.లలిత, గొంటి మాజీ సర్పంచ్ శిమ్మ ధర్మరాజు అన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లను ఆయా సచివాలయాల్లో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మండలంలో వివిధ రకాల పింఛన్లను ఆయా సచివాలయాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందజేశారు. ఎంపీటీసీ కోట రామారావు, కోనాడ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతికి అభినందనలు

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలేంలోని శ్రీశివానీ ఫార్మసీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగేశ్వర స్వాతి ఏయూ నుంచి 2019 ఉత్తమ పరిశోధన అవార్డును పొందారు. దీంతో ఆమెకు కళాశాల సిబ్బంది గురువారం అభినందనలు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- గడగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఎంతో కృషి చేస్తున్నామని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలో 35వ డివిజన్ ఇన్‌చార్జి రుప్ప శేషగిరిరావు ఆధ్వర్యంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జ్యోతిరావుపూలే కాలనీ (కంపోస్టుకాలనీ)లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాల పాలనకు మధ్య తేడా గమనించాలన్నారు. నాడు–నేడులో భాగంగా వార్డుల్లో, గ్రామాల్లో ఉండే ప్రభుత్వ బడులు రూపురేఖలు మార్చామన్నారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, ట్యాబ్‌లు అందజేశామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు దోచుకున్నారన్నారు. ప్రజారోగ్య నిమిత్తం ఆరు అర్బన్ హెల్త్‌సెంటర్లు ఏర్పాటుచేశామన్నారు. ఇక్కడ ఉండే చెత్తను వేసేందుకు తండ్యాంవలసలో గార్బేజ్ యార్డు నిర్మాణానికి రూ.19కోట్లు వెచ్చించామన్నారు. ఇప్పుడు రూ.40కోట్లు వెచ్చించి అక్కడ నిండిన చెత్తను తొలగిస్తున్నామన్నారు. కలెక్టరేట్ నుంచి ఇక్కడి వరకు రోడ్డు బాగులేకపోతే వెంటనే స్పందించి రోడ్డులు వేయించామన్నరు. ఈ సమావేశంలో మున్సిపల్ కమినర్ చల్ల ఓబులేసు, యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఎం.వి.పద్మావతి, చల్ల అలివేలు మంగ, టంకాల బాలకృష్ణ, ఊన్న నాగరాజు, ఎం.ఎ.రఫీ, నక్క రామరాజు, ఎండ రమేష్, పైడి మహేశ్వరరావు, ఆలుగుబెల్లి నాగభూషణరావు, ఎన్ని ధనుంజయరావు, కె.ఎల్.ప్రసాద్, ఎం.ఎ.బేగ్, సిరాజుద్దిన్, డి.పి.దేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంతమంది ఒక్కటైనా వైఎస్సార్‌సీపీదే విజయం

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



కార్యకర్తలతో ముచ్చటిస్తున్న కిరణ్‌కుమార్

జి.సిగడాం: రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఎన్ని పార్టీలు కలిసి పొత్తులతో వచ్చినా వైఎస్సార్‌సీపీదే విజయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని సంతవురిటి గ్రామంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు టీడీపీ, జనసేన వంటి పార్టీలన్నీ గుంపులుగా వస్తున్నాయని, వాటిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పేదలకు అనునిత్యం మంచి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, సర్పంచ్ బుడారి లక్ష్మణరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వాండ్రంగి అరుణకుమారి, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పిల్లల శివకుమార్, నాయకులు బత్తుల సన్యాసిరావు, బాలబొమ్మ శ్రీనివాసరావు, చందనాల రంగారావు, బాలబొమ్మ లోకేష్, చందనాల గణపతి, గేదెల నారాయణరావు, కన్నారావు, నర్సింగ్ యాదవ్, గురువు తదితరులు పాల్గొన్నారు.

● ఘనంగా హిందీ దివస్



ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరెడ్డి పాఠశాలలో బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు



శ్రీకాకుళం న్యూకాలనీ: న్యూ సెంట్రల్ స్కూలో బహుమతి అందుకుంటున్న విద్యార్థి

ఎచ్చెర్ల, శ్రీకాకుళం నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో హిందీ దివస్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. నిత్య జీవితంలో హిందీ భాష ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు హిందీ అక్షరాల రూపంలో కూర్చొని ఆకట్టుకున్నారు. అలాగే హిందీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్

నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు



సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : ఆస్తి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ జి.ఆర్.రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆగస్టులో నమోదైన కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గస్తీలు పెంచాలని, అనుమానిత వ్యక్తులను గుర్తించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేసి చార్జిషీటు దాఖలు చేసిన అనంతరం సీసీటీఎస్‌లో నమోదుచేయాలన్నారు. మహిళలు, బాలికల అదృశ్యం కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెండింగ్ కేసులు, స్పందన ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వంశధార నదీ ప్రవాహం పెరుగుతున్నందున పరిసర ప్రాంత పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు టి.పి.విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామి, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ ఎస్.బాలరాజు, డీఎస్పీలు డి.బాలచంద్రరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శృతి, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ డి.వి జయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వాలి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రకృతి వ్యవసాయానికి రైతులు ప్రాధాన్యమివ్వాలని ప్రకృతి వ్యవసాయ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కె.ప్రకాష్ అన్నారు. మండలంలోని రామజోగిపేటలో ప్రకృతి వ్యవసాయం సాగుపై గురువారం అవగాహన కల్పించారు. నిరంతరం ఆదాయం వచ్చే పంటలపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. బీట్రూట్, క్యారెట్, ముల్లంగి, మొక్కజొన్న, బెండ, చిక్కుడు, వంగ, టమాటా, మిరప, ఆనప, క్యాబేజీ, ఆకు కూరకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఘన, ద్రవ జీవామృతాలను సాగుకు ఉపయోగించాలన్నారు.కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారి హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజించాలి

ఎచ్చెర్ల/లావేరు: మట్టితో చేసిన వినాయకుడిని అందరూ పూజించాలని శ్రీకాకుళం జిల్లా ఎన్‌జీసీ కో–ఆర్డినేటర్ పూజారి గోవిందరావు సూచించారు. మండలంలోని బుడుమూరు పాఠశాలలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలతో తయారైన విగ్రహాల వలన పర్యావరణానికి హాని జరుగుతోందన్నారు. అందువల్ల పర్యావరణ క్లబ్బులు ఉన్న పాఠశాలల్లో పిల్లలే మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి వాటిని పూజించాలని కోరారు. కాలుష్య నియంత్రణకు మనవంతు ప్రయత్నం చేద్దామని పిలుపునిచ్చారు.

గృహ సారథులకు బీమా నమోదు



మాట్లాడుతున్న సాయికుమార్

రణస్థలం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయడంలో వలంటీర్లతో పాటు కీలకంగా పనిచేస్తున్న గృహ సారథులకు రూ.5 లక్షల బీమా నమోదు చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని పైడిభీమవరం మహి గ్రాండ్‌లో గృహ సారథులు, వలంటీర్లు, కార్యకర్తలతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గృహ సారథుల పాత్ర కీలకంగా ఉంటుందని, వైఎస్సార్‌సీపీ జయకేతనం ఎగురవేయాలంటే క్షేత్రస్థాయిలో సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు లంకలపల్లి ప్రసాద్, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, ఎంపీటీసీలు మునకాల దుర్గారావు, ఆకల శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్లు లంకలపల్లి రమేష్, అల్లంపల్లి సతీష్, బోగేష్ తదితరులు పాల్గొన్నారు.

'విజయవంతం చేయాలి'

రణస్థలం: ఈ నెల 20వ తేదీన కలెక్టర్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ తెలిపారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులతో సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ సనపల కిరణ్ కుమార్, ఎంఈవో–2 బోనెల లావణ్య, జెడ్పీటీసీ టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, మండల సర్పంచ్, ఎంపీటీల సంఘం అధ్యక్షులు రెడ్డి విశ్వేశ్వరరావు, చినరామినాయుడు, రావాడ పీహెచ్‌సీ వైద్యులు సుమన్, మండల జీసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవలే ఉద్యోగికి గుర్తింపు



నాగేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న మున్సిపల్ కమిషనర్, ఇంజినీర్లు

శ్రీకాకుళం పాతబస్టాండ్: గృహనిర్మాణ శాఖలో వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా శ్రీకాకుళం జిల్లాలో అనేక ప్రాంతాల్లో పనిచేసి, అందరి మన్ననలు పొందిన శ్రీకాకుళం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కొండవలస వెంకట దుర్గా నాగేశ్వరరావు పదవీ విరమణ అభినందన సభ బుధవారం రాత్రి శ్రీకాకుళం బాపూజీ కళామందిర్‌లో నిర్వహించారు. శ్రీకాకుళం గృహనిర్మాణశాఖ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు ముఖ్య అతిథిగా శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నాగేశ్వరరావు నిబద్ధత, నిజాయితీ కలిగిన వ్యక్తిగా పేరుపొందరన్నారు. నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ పల్లి శ్రీరాములు, పలువురు ఇంజినీర్లు పాల్గొన్నారు.

మట్టి గణేష్‌ను పూజిద్దాం

- మంత్రి ధర్మాన ప్రసాదరావు



మంత్రి ధర్మాన ప్రసాదరావుకు మట్టి వినాయక ప్రతిమను అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: వినాయక చవితి మండపాల్లో, ఇళ్లల్లో మట్టి వినాయక విగ్రహాలకు పూజించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. గురువారం పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో మంత్రిని తెనాలీ డబుల్ హార్స్ మినపగుళ్ల కంపెనీ ప్రతినిధులు కలిసి మట్టి వినాయక ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

శ్రీకాకుళం రూరల్: పర్యావరణ హితమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను మండలం పరిధిలోని రాగోలు జంక్షన్ వద్ద గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మట్టి విగ్రహాలు అందించేందుకు లయన్స్ క్లబ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటర్ నటుకుల మోహన్, జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, సెక్రటరీ రామ్‌గోపాల్ పాల్గొన్నారు.



విగ్రహాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



తయారు చేసిన విగ్రహాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మట్టి గణపతిని పూజిద్దాం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజలు కాలుష్య రహిత మట్టి గణపతిని పూజించేలా అవగాహన కల్పించాలని ముద్దాడపేట ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం విజయమ్మ సూచించారు. మట్టితో గణపతి ప్రతిమ తయారీపై విద్యార్థులకు డ్రాయింగ్ టీచర్ రాంబాబు గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో విద్యార్థులు గణపతి ప్రతిమలను మట్టితో తయారు చేసి ప్రదర్శించారు. ఇళ్లలో సైతం మట్టి విగ్రహాలకు పూజలు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.